

ట్రాఫిక్‌తో కిక్కిరిసి ఉన్న నాలుగు స్తంభాల కూడలి

విస్తరణ అస్త్రం..!

- రోడ్డు వెడల్పుపై హడావుడి
- గతంలోనే పది సార్లకు పైగా సర్వే
- పలు మార్లు మార్కింగ్ పరిహారం చాలదని కోర్టుకు వెళ్లిన బాధితులు
- ఫలితంగా ఆగిపోయిన ప్రక్రియ
- ఇప్పుడు పనులు చేపడతామంటూ సమావేశాలు
- ఇదంతా ఎన్నికల స్టంట్‌లో భాగమేనని విమర్శలు

పత్తికొండలో కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రహదారి విస్తరణ పనులు మరోసారి తెరపైకి వచ్చాయి. వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా పట్టించుకోకుండా ఇప్పుడు హడావుడి చేయడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. బ్రిటీష్ కాలంలో గుత్తి నుంచి ఆదోని వరకు ఏర్పాటు చేసిన హైవే రహదారి పత్తికొండ పట్టణం నడిబొడ్డు నుంచి వెళ్లింది. 20 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ రహదారిని విస్తరించాలని 1994లోనే అప్పటి ఎమ్మెల్యే ఎస్వీ సుబ్బారెడ్డి నిర్ణయించారు. అయితే పలు కారణాల వల్ల ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. భారీ వాహనాలను పట్టణంలోకి రానివ్వకుండా సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. 2010 తరువాత డిప్యూటీ సీఎం కేఈ క్రిష్ణమూర్తి హయాంలో రహదారి విస్తరణ చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. అయితే మున్సిపాలిటీ పనులు పెండింగ్‌లో పడడంతో అప్పుడు కూడా విస్తరణ ప్రణాళిక ముందుకు సాగలేదు. తీరా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎమ్మెల్యే శ్రీదేవి రహదారి విస్తరణను మళ్లీ తెరపైకి తెచ్చారు. అయితే ఇదంతా ఎన్నికల అస్త్రంలో భాగమేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

పత్తికొండ జనవరి 2: బ్రిటీష్ కాలంలో గుత్తి నుంచి ఆదోని వరకు ఏర్పాటు చేసిన హైవే రహదారి పత్తికొండ పట్టణం నడిబొడ్డు నుంచి వెళ్లింది. అప్పట్లో 20 అడుగుల వెడల్పుతో రహదారిని ఏర్పాటు చేశారు. పట్టణం విస్తరించడం, వాహనాల రాకపోకలు పెరిగిపోవడంతో పత్తికొండలో రహదారి కష్టాలు మొదలయ్యాయి. దీంతో 1994లో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎస్వీ సుబ్బారెడ్డి రహదారి విస్తరణపై చర్చలు చేపట్టారు. పట్టణ వాసులు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో 1998లో బైపాస్ రహదారిని ఏర్పాటు చేసి భారీ వాహనాలను పట్టణంలో తిరగకుండా చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేశారు. 2000 సంవత్సరం తరువాత పట్టణం మరింత విస్తరించింది. జనాభా పెరుగుదలతోపాటు వాహనాల వినియోగం పెరిగి 2010 తరువాత పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోయింది. డిప్యూటీ సీఎం కేఈ క్రిష్ణమూర్తి హయాంలో మున్సిపాలిటీగా మార్పు చేసి రహదారి విస్తరణ చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. అయితే మున్సిపాలిటీ పనులు పెండింగ్‌లో పడడంతో విస్తరణ ప్రణాళికలు ముందుకు సాగలేదు. 2020 నాటికి ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. దీంతో ప్రస్తుతం ఎమ్మెల్యే శ్రీదేవి విస్తరణ పనులు మరోసారి తెరపైకి తీసుకు వచ్చారు. అయితే ఇదంతా ఎన్నికల స్టంట్‌లో భాగమేనని పలువురు విమర్శిస్తున్నారు.

మూడేళ్లుగా కొలతల దశలోనే..

2020లో ఆర్ అండ్ బీ, రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు రంగంలోకి దిగి సర్వేల ద్వారా ఇళ్లకు మార్కింగ్‌లను ఇచ్చారు. చివరకు పాల శీతల కేంద్రం నుంచి గుత్తి సర్కిల్ వరకు 45 అడుగుల విస్తీర్ణం, గుత్తి సర్కిల్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు 55 అడుగుల విస్తీర్ణం రహదారిని విస్తరించాలని నివేదికలు సిద్ధం చేశారు. పనులకు రూ.15 కోట్ల నిధులు అవసరం అవుతాయని 2020లో ప్రభుత్వానికి ఆర్అండ్‌బీ శాఖ నివేదికలు పంపింది. అయితే ఆ నిధులు సరిపోవని తిరిగి 17 కోట్ల పరిహారం కోసం, రూ.12 కోట్ల నిర్మాణ పనులకు అవసరం అవుతాయని 2023లో మరో నివేదిక పంపారు.



గుత్తి రహదారిలో రోడ్ కటింగ్ మార్కింగ్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో

కోర్టును ఆశ్రయించిన బాధితులు..

మొత్తం పట్టణలో 3.5 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణ జరగాల్సి ఉంది. ఇందులో ఇళ్లు, స్థలాలు కోల్పోయే బాధితులు 250 మంది ఉన్నారు. రహదారి విస్తరణకు సంబంధించి అధికారులు ఎక్కడా పారదర్శకత పాటించ లేదని, విస్తరణ సర్వేలో స్పష్టత లేదని బాధితులు పేర్కొంటున్నారు. నిబంధనల ప్రకారం సర్వే చేసి మార్కింగ్ ఇవ్వాలంటే సర్వేయర్ సంబంధిత భూ లేక ఇంటి యజమానికి నోటీసు ఇవ్వాలి. అనంతం సర్వే చేసి మార్కింగ్ వేయాలి. అయితే ఎలాంటి నోటీసులు ఇవ్వకపోవడంతోపాటు పదులసార్లు సర్వేలు చేయడంతో మార్కింగ్‌లు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వేశాని బాధితులు ఆరోపిస్తున్నారు. అలాగే రహదారి విస్తరణకు సంబంధించి నోటిఫికేషన్ జారీకి ముందు బాధితులతో సమావేశం నిర్వహించి అభిప్రాయ సేకరణ చేయాలి. సమావేశాలు నిర్వహించినా అభిప్రాయ సేకరణ చేయలేదని, వారు చెప్పిందే వినేందుకే సమావేశాలు నిర్వహించారని బాధితులు చెబుతున్నారు.

ఎన్నికల వేళ మళ్లీ తెరపైకి..

రహదారి విస్తరణను ఎన్నికల అస్త్రంగా ఉపయోగించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో తిరిగి విస్తరణ అంశాన్ని తెరపైకి తెచ్చేందుకు పావులు కదుపుతున్నట్లు సమాచారం. వివాదం కోర్టు పరిధిలో ఉన్నా అధికారుల ద్వారా రాత్రికి రాత్రి నోటీసులు జారీ చేయించి ప్రజల్లోకి విస్తరణ అంశాన్ని తీసుకెళ్లాలన్న కోణంలో ముందుకు సాగుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మొదటి నోటిఫికేషన్‌పై బాధితుల కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోగా అధికారులు ఈ నెల మొదటి వారంలో ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చారు. దీనిపై కూడా బాధితులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు పరిధిలో వివాదం ఉండగా అధికారులు నోటీసులు జారీ చేయడం, విస్తరణ పనులపై హడావుడి చేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పరిహారం.. పునరావాసం మాటేదీ..?

బాధితులకు పరిహారం అందించే విషయంపై నిర్వహించిన సమావేశానికి ఎవరికీ నోటీసులు జారీ చేయలేదు. సమావేశానికి ఒక రోజు ముందు దండోరా వేయించారని, అలా ఎలా పిలుస్తారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. పరిహారం విషయంలో బాధితులతో అధికారులు నిర్వహించాల్సిన సమావేశాలకు ఎమ్మెల్యే హాజరు కావడంపై విమర్శలు చేస్తున్నారు. గుత్తి సర్కిల్‌లో 70 అడుగుల మేర విస్తరణ ఎవరికి అవసరం ఉందని పలువురు నిలదీస్తున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం, విగ్రహాల ఏర్పాటుకు ప్రజల ఆస్తులను పడగొట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. పూర్తిగా భవనాలు, భూములు పోగొట్టుకునే బాధితులకు పరిహారంతోపాటు పునరావాసం కల్పించాలి. ఆ విషయంపై ఇప్పటి వరకు అధికారులు ప్రస్తావించలేదు. దీంతో బాధితులు తమ పునరావాసం పరిస్థితి ఏమిటని అధికారులను అడుగుతున్నారు.





పునరావాసం ప్రస్తావనే లేదు..

హోటల్ నిర్వహణ ద్వారా పైసాపైసా కూడబెట్టుకుని కొడుకు భవిష్యత్ కోసం పదేళ్ల క్రితం ప్రధాన రహదారిలో రూ.14 లక్షలు పెట్టి దుకాణాన్ని కొన్నాను. ప్రస్తుతం విస్తరణకు సంబంధించి అధికారులు వేసిన మార్కింగ్‌లో నేను కొనుగోలు చేసిన దుకాణం మొత్తం పోయే పరిస్థితి ఉంది. 27 అడుగులు పొడవు ఉన్న దుకాణం పోతే నా కుమారుడి భవిష్యత్ ఏమిటని అధికారులను ప్రశ్నించాను. దుకాణం మార్కెట్ ధర రూ.25 లక్షలకు పైమాటే. అయితే పరిహారం పేరిట అధికారులు ఇస్తామన్న మొత్తం రూ.3 లక్షలకు కూడా మించడం లేదు. దీనికితోడు నిబంధనల ప్రకారం పూర్తిగా దుకాణం కోల్పోయిన వారికి అధికారులు కల్పించాల్సిన పునరావాసంపై కూడా స్పందించ లేదు. దీంతో న్యాయం కోసం మరికొందరితో కలిసి కోర్టును ఆశ్రయించక తప్పలేదు.

\- మల్లికార్జునస్వామి, పత్తికొండ

నిబంధనల మేరకే విస్తరణ పనులు

రహదారి విస్తరణ పనులు నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నాం. సర్వేల ద్వారా ఇప్పటికే మార్కింగ్ ఇచ్చి నోటిఫికేషన్లు ఇచ్చాం. శుక్రవారం బాధితులను పిలిచి పరిహారం గురించి, వారి ఇబ్బందుల గురించి మాట్లాడాం. నష్టపోయిన భూమికి చదరపు అడుగుకి రూ.832 ప్రభుత్వం పరిహారం చెల్లిస్తామని వారికి వివరించాం. కోర్టును ఆశ్రయించిన బాధితులతో కూడా మాట్లాడుతున్నాం. పునరావాసం బాధితులు ఎవరినీ గుర్తించలేదు. పరిహారం పెంచాలని బాధితులు కోరారు. అన్ని అంశాలను కలెక్టర్‌కు తెలియచేసి వారి ఆదేశాల మేరకు ముందుకు సాగుతాం.

\- రామలక్ష్మి, ఆర్డీవో

స్వల్పంగా పెరిగిన పత్తి ధర

క్వింటం రూ.7120



ఆదోని మార్కెట్ యార్డ్‌కు వచ్చిన పత్తి దిగుబడులు

ఆదోని (అగ్రికల్చర్), జనవరి 2: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం పత్తి ధరలు స్వల్పంగా పెరిగాయి. పది రోజులుగా పతనమైన పత్తి ధరలు కొత్త ఏడాది మొదటి రోజు స్వల్పంగా పెరిగాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచి పత్తి ధరలు క్వింటం రూ.7200 మించి పలకలేదు. ధరలు తగ్గుతూ వచ్చాయి. ఎట్టకేలకు క్వింటానికి రూ.150 పెరిగింది. 2284 క్వింటాళ్ల పత్తి విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర రూ.4719, గరిష్ఠ ధర రూ.7120, మధ్యస్థ ధర రూ.6900 పలికింది.

క్లాప్ డ్రైవర్ల వినూత్న నిరసన

- మున్సిపల్ కార్యాలయం నుంచి భిక్షాటన
- 17వ రోజు కొనసాగిన సమ్మె



భిక్షాటన చేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 2: గత 17 రోజులుగా సమ్మె చేస్తున్నా తమ సమస్యలను పరిష్కరించడం లేదని క్లాప్ ఆటో డ్రైవర్లు భిక్షాటన చేసిన వినూత్నంగా నిరసన తెలిపారు. రెడ్డి ఏజెన్సీ, వైసీపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా మంగళవారం క్లాప్ ఆటో డ్రైవర్లు ప్లేట్లు పట్టుకుని మున్సిపల్ కార్యాలయం నుంచి సెయింట్ జోసఫ్ పాఠశాల వరకు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని దశలవారిగా నిరసన చేస్తున్నా రెడ్డి ఏజెన్సీ, వైసీపీ ప్రభుత్వం కళ్లు తెరుచుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డి. అబ్దుల్‌దేశాయ్, రామచంద్రుడు, షామీదు, రాజశేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ధరకు కందుల కొనుగోలు



కర్నూలు(కలెక్టరేట్), జనవరి 2: జిల్లాలో మార్క్‌ఫెడ్ సంస్థ ద్వారా రైతుల నుంచి మార్కెట్ ధరకు కందులు కొనుగోలు చేస్తామని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కందుల కొనుగోలుపై జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డిలతో కలిసి జాయింట్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ సంస్థ ద్వారా జిల్లాలో కంది పంట సాగు చేసిన రైతుల నుండి కందులను మార్కెట్ ధరకు కొనుగోలు చేయుటకు ఏ రోజు కొనుగోలు రేటు ఆ రోజు రైతుభరోసా కేంద్రాల ద్వారా తెలియజేస్తామన్నారు. రైతులు తాము పండించిన కంది పంటను ప్రభుత్వం వారికి అమ్మదలచినదో సదురు రైతుభరోసా కేంద్రాలను సంప్రదించి పంట అమ్మకానికి సంబంధించి రైతులు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడీ పీఎల్ వరలక్ష్మి, సివిల్ సప్లయ్ డీఎం షర్మిల, మార్క్‌ఫెడ్ డీఎం రాజు పాల్గొన్నారు.

ఆత్మహత్యలే శరణ్యం



ఉరి వేసుకొని నిరసన తెలియజేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 2: ఎస్ఎస్ఏలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా కేంద్రంలోని ధర్నా చౌకు వద్ద ఉద్యోగులు ఉరి వేసుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్ష మంగళవారం 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ రాజు, కార్యదర్శులు రంగన్న, జిల్లా నాయకులు రఫీ, శంకర్, రమణ, వెంకట్రాముడు, మధు మోహన్, సత్యమ్మ, భాస్కర్ రాజారావు, కేజీబీవీ సంఘం నాయకులు నాగరత్నమ్మ మాట్లాడుతూ తమ డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలకు మద్దతుగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు, సీఐటీయు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు మద్దతు తెలిపారు



ఉల్లి రైతు కన్నీరు

- క్వింటం రూ.4,500 నుంచి రూ.1,969కు పడిపోయిన వైనం

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 2: ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉల్లి రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది. గత నెల క్వింటం ఉల్లి గరిష్ఠంగా రూ.4వేలకు అమ్ముడుపోగా.. మంగళవారం రూ.1,969కు అమ్ముడుపోయింది. కనిష్ఠ ధర మరీ ఘోరంగా దిగజారింది. కేవలం క్వింటానికి రూ.615 మాత్రమే అందడంతో ఉల్లి రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ ధర కనీసం రవాణా ఖర్చులకు కూడా గిట్టుబాటు కాదని రైతులు వాపోయారు. అదే విధంగా వేరుశనగ రైతుల పరిస్థితి కూడా దారుణంగా తయారైంది. గరిష్ఠ ధర గత నెలలో రూ.8వేలకు పైగానే ఉంటే మంగళవారం గరిష్ఠ ధర రూ.7,612, మధ్యస్థ ధర రూ.5,859, కనిష్ఠ ధర రూ.5,319కు పడిపోయింది. మొక్కజొన్నలు గరిష్ఠంగా క్వింటం రూ.2,040కు అమ్ముడుపోయింది. కందుల ధర క్వింటం రూ.9,500కు చేరింది. మధ్యస్థ ధర రూ.8,236 కాగా, కనిష్ఠ ధర రూ.2వేలు పలికింది. ఎండుమిరపకాయలు క్వింటం గరిష్ఠ ధర రూ.22,569 కాగా, మధ్యస్థ ధర రూ.17,899, కనిష్ఠ ధర రూ.2,024 పలికింది.

ముందస్తు అరెస్టులు

- అంగన్‌వాడీల సమ్మెపై ఆంక్షలు
- ఎక్కడికక్కడే నేతల గృహ నిర్బంధం
- ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలులో పోలీసుల నోటీసు

కర్నూలు(హాస్పిటల్)/ కలెక్టరేట్, జనవరి 2: అంగన్‌వాడీ ఉద్యోగులు బుధవారం చేపడుతున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేపట్టారు. మంగళవారం సీఐటీయూ, ఏఐటీయూసీ నేతలు అంగన్‌వాడీ సంఘాల నేతలకు పోలీసులు ముందస్తు నోటీసులను నేతల ఇంటి దగ్గరకు వెళ్లి అందజేశారు. దేవనకొండలో సీఐటీయూ నేతకు ముందస్తు నోటీసు జారీ చేయగా.. ఆదోని, ఎమ్మిగనూరులో సీఐటీయూ, ఏఐటీయూసీ నేతలను ముందస్తుగా అరెస్టు చేశారు. ఇక ఏఐటీయూసీ కర్నూలు నగర కార్యదర్శి చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి పోలీసులు నోటీసులు అందజేశారు. బుధవారం జరిగే కలెక్టరేట్ ముట్టడికి నీవు రావద్దంటూ ముందస్తు నోటీసులు ఇచ్చారు. ఇక ఏపీ అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు పి. నిర్మలమ్మను గృహ నిర్బంధం చేసేందుకు పోలీసులు వచ్చి నోటీసులు అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు ఇంటికి వెళ్లి పోలీసులు ముందస్తు నోటీసులు అందజేశారు. అంగన్‌వాడీల కలెక్టరేట్ ముట్టడిని భగ్నం చేసేందుకు పోలీసులు ఎక్కడికక్కడ గృహ నిర్బంధం, అరెస్టులు చేశారు. పోలీసుల చర్యలు సరి కాదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజిబాబు, ఏఐటీయూసీ కర్నూలు నగర కార్యదర్శి చంద్రశేఖర్ విడి ప్రకటనల్లో తెలిపారు.



వెల్దుర్తిలో ముందస్తు అరెస్టులు

ఆ ఇద్దరికి 'జగన్' షాక్

ఎమ్మిగనూరు టికెట్ మాచానికే!

బుట్టా రేణుక, రుద్రగౌడ్‌కు మొండిచేయి



మాచాని వెంకటేశ్

ఎమ్మిగనూరు, జనవరి 2: ఎమ్మిగనూరు వైసీపీ టికెట్ ఖరారైంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సూచించిన లైసెన్స్‌డ్ టౌన్ ప్లానర్ మాచాని వెంకటేశ్‌కు టికెట్ ఖరారు చేస్తూ వైసీపీ అధిష్టానం మంగళవారం రాత్రి ప్రకటించింది. ఈ క్రమంలో టికెట్ వస్తుందని ఐదేళ్ల నుంచి గంపెడాశతో ఎదురు చూస్తున్న మాజీ ఎంపీ బుట్టా రేణుక, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రగౌడ్‌కు సీఎం జగన్ ఊహించనిరీతిలో షాకిచ్చారు. నిజానికి ఇద్దరిలో ఎవరికో ఒకరికి టికెట్ వస్తుందని, అంతా ఫైనల్ అయిందని ప్రతి ఒక్కరూ భావించారు. అయితే బుట్టా రేణుక, రుద్రగౌడ్ ఆశలకు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి గండికొట్టారు. ఆ ఇద్దరికి టికెట్ ఇవ్వకూడదని సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎదుట గట్టిగా పట్టుబట్టారు. ఒకానొక దశలో వారికి టికెట్ ఇస్తే అణుమాత్రం కూడా సహకరించే ప్రసక్తే లేదని గతవారం తాడేపల్లిలో జరిగిన సమావేశంలో సీఎం ఎదుట తేల్చి చెప్పినట్లు సమాచారం. తనకు లేదా తాను సూచించి న వ్యక్తికే టికెట్ ఇవ్వాలంటూ పెద్దాయన భీష్మించంతో హైకమాండ్ దిగివచ్చినట్లయింది. దీంతో చెన్నకేశవరెడ్డి సూచించిన చేనేత సామాజిక వర్గానికి చెందిన మాచాని వెంకటేశ్‌ను ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆయన లైసెన్స్‌డ్ టౌన్ ప్లానర్‌గా ఉన్నారు. టికెట్ ఖరారు కాగానే మాచాని వెంకటేశ్ కుటుంబ సభ్యులతో కలసి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని కలిశారు.

ఈ సెల్‌ఫోన్లు వేస్ట్

పూజలతో వినూత్నంగా నిరసన తెలిపిన అంగన్‌వాడీ వర్కర్లు



ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్లకు పూజలు నిర్వహిస్తూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కర్నూలు(హాస్పిటల్), జనవరి 2: ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్లు పనికి రావని, వీటిలో అనేక యాప్‌లు ఉన్నాయని, ఇవి పని చేయడం లేదని అంగన్‌వాడీ ఉద్యోగులు అన్నారు. మంగళవారం అంగన్‌వాడీల సమ్మె 22వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నగరంలోని శ్రీకృష్ణదేవరాయల సర్కిల్‌లో అంగన్‌వాడీలు ఈ వినూత్న నిరసన చేపట్టారు. సమ్మెకు సీఐటీయూ నగర కార్యదర్శి సాయిబాబా, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఏఐటీయుసీ అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ, అంగన్‌వాడీల యూని యన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.నిర్మల, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప, భారత యువజన పార్టీ బీసీ సంఘం నాయకులు గౌతమ్‌కృష్ణ యాద వ్, జిల్లా నాయకులు పేరపోగు కళావతి విజయ సమ్మెకు సంఘీభావం తెలిపారు.

నేడు కలెక్టరేట్ ముట్టడి

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని అంగన్‌వాడీ ఉద్యోగుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు పి. నిర్మల తెలిపారు. 22 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని, అంగన్‌వాడీలతో పాటు కార్మిక, స్వచ్ఛంద సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు రోడ్లపైకి రావాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఎన్‌ఎంసీ బయోమెట్రిక్ కష్టాలు

- మొరాయించిన యంత్రాలు
- క్యూలైన్‌లో వైద్యులు
- బయోమెట్రిక్ యంత్రాలను పెంచని అధికారులు



ఎన్‌ఎంసీ బయోమెట్రిక్ వేస్తున్న వైద్యులు

కర్నూలు(హాస్పిటల్), జనవరి 2: ఎఫ్ఆర్ఎస్ స్థానంలో ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో కొత్తగా జనవరి 1 నుంచి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్ఎంసీ ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు విధానం వైద్యులకు కొత్త కష్టాలు తెచ్చిపెట్టింది. ఎన్ఎంసీ బయోమెట్రి నమోదు చేయడానికి వైద్యులు అవస్థలు పడుతున్నారు. మంగళవారం కర్నూలు మెడికల్ కాలేజీ పరిపాలన విభాగం, సూపర్ స్పెషాలిటీ బ్లాకులో ఉన్న కొన్ని బయోమెట్రిక్ యంత్రాలు మొరాయించాయి. దీంతో ఉన్న యంత్రాలతో వైద్యులు బయోమెట్రిక్ నమోదు కోసం క్యూలైన్లలో నిలబడ్డ పరిస్థితి తలెత్తింది. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు క్యూలైన్లలో ఉండి వైద్యులు అవస్థలు పడ్డారు. ఓవైపు డీఎంఈ, ఎన్ఎంసీ బయోమెట్రిక్ నమోదు తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరీ కర్నూలు ప్రభుత్వ కాలేజీ అధికారులు, కర్నూలు జీజీహెచ్ అధికారులు ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకుండా ఎన్ఎంసీ నమోదుపై వైద్యులపై ఒత్తిడి తీసుకుని రావడంపై సర్వత్రా విమర్శలు తలెత్తుతున్నాయి.

సరిపడా బయోమెట్రిక్ యంత్రాలేవీ..?

కర్నూలు మెడికల్ కాలేజీ, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో 391 మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ అసిస్టెంట్లు, ట్యూటర్లు, సీనియర్ అసిస్టెంట్లు, వైద్యులు పని చేస్తున్నారు. వీరందరికీ కేఎంసీ పరిపాలన విభాగంలో 5 సూపర్ స్పెషాలిటీ బ్లాకులో రెండు, కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ చాంబరులో ఆర్ఈహెచ్‌లో ఒక బయోమెట్రిక్ యంత్రాలు ఉన్నాయి. వీటిలో ఫింగర్ ప్రింట్ బయోమెట్రిక్ యంత్రాల గడువు ముగిసింది. రెన్యువల్ కోసం దరఖాస్తు చేశారు. ఇంతలో ఎన్ఎంసీ బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అంటూ డీఎంఈ ఆదేశాలు జారీ చేశారు. కేఎంసీలో ఐదు బయోమెట్రిక్ యంత్రాలు ఉండగా.. రెండు పని చేయడం లేదు. సూపర్ స్పెషాలిటీ బ్లాకులో కూడా ఒక యంత్రం పని చేయడం లేదు. కర్నూలు జీజీహెచ్ కేఎంసీలో 8 బయోమెట్రిక్ యంత్రాల్లో 3 ఫింగర్ ప్రింట్ యంత్రాలు గడువు తీరడంతో పని చేయడం లేదు. ఇక 391 మంది వైద్యులున్న సంస్థల్లో కేవలం ఆరు బయోమెట్రిక్ యంత్రాలు ఎలా సరిపోతాయని కొందరు వైద్యులు ప్రశ్నిస్తున్నారు. ఎన్ఎంసీ బయోమెట్రిక్ కోసం ప్రతిసారి కర్నూలు మెడికల్ కాలేజీకి రావడం ఇబ్బందిగా ఉందని అన్నారు. ఎక్కడికక్కడ డిపార్టుమెంట్లపరంగా బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేయాలని వైద్యులు కోరుతున్నారు.

వారం రోజుల్లో సమస్య తీరుతుంది

వారం రోజుల్లో బయోమెట్రిక్ సమస్య తీరుతుంది. బయోమెట్రిక్ యంత్రాల సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేసి ఎన్ఎంసీ హాజరును పూర్తి స్థాయిలో తీసుకుని వస్తాం. ఇక భవిష్యత్తు అంతా ఫేషియల్ బయోమెట్రిదే. బయోమెట్రి యంత్రాల సమస్యను తీర్చడానికి కొత్త ఐదు యంత్రాలను కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాం.

- డాక్టర్ పి.సుధాకర్, ప్రిన్సిపాల్, మెడికల్ కళాశాల

మంత్రాలయం ఎంఈవోపై విచారణ

- ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తాం
- డిప్యూటీ డీఈవో వెంకటరమణారెడ్డి

మంత్రాలయం, జనవరి 2: మంత్రాలయం ఎంఈవోగా పని చేస్తూ కోసిగి ఇన్‌చార్జి ఎంఈవోగా ఉన్న షైనుద్దీన్‌పై ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదోని డిప్యూటీ డీఈవో వెంకటరమణారెడ్డి విచారణ చేపట్టారు. మంగళవారం ఉన్నత పాఠశాలలో ఎంఈవో షైనుద్దీన్‌ను విచారించిన అనంతరం కాంప్లెక్స్ హెచ్ఎంలు అంపయ్య, భోజరాజు, శ్రీనివాసులు, నాగేంద్ర, సీఆర్పీలు నరసన్నగౌడు, బంగారప్ప, భీమేష్, కళ్యాణి, సుజాతలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జగనన్న కిట్లు, ఉపాధ్యాయుల మీటింగ్ సమావేశాలు, నాడు-నేడు, ప్రైవేటు పాఠశాలలపై ఒత్తిడి తెచ్చి ఇబ్బందులు పడుతున్న విధానంపై విచారణ చేపట్టారు. అదే విధంగా బూదూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు కూడా ఎంఈవో తనను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేశాడు. ఎంఈవో పాల్పడ్డ అక్రమాలపై కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో పాటు సీఆర్పీలు రాతపూర్వకంగా డిప్యూటీ డీఈవోకు అందజేశారు. కోసిగి మండలంలో జగనన్న విద్యాకానుక రవాణాలో ఎంఈవో కక్కుర్తి పడిన విషయాన్ని అప్పట్లో ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. షైనుద్దీన్‌పై హెచ్ఎంలు, సీఆర్పీలు వ్యతిరేకంగా నిరూపణకు వచ్చినట్లు తెలిపారు. ఈ నివేదికను ఎంఈవో షైనుద్దీన్‌పై చర్యల నిమిత్తం నివేదికను పంపుతామని డిప్యూటీ డీఈవో తెలిపారు.

ప్రాథమిక వైద్యశాల సిబ్బందిపై చర్యలు

శ్రీశైలం పీహెచ్‌సీ డాక్టర్ షెహనాజ్

శ్రీశైలం, జనవరి 2: శ్రీశైలం దేవస్థానం పరిధిలోని ప్రాథమిక వైద్యశాల సిబ్బందిపై చర్యలకు సిద్ధమైనట్లు ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు షెహనాజ్ తెలిపారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌కు చెందిన సిద్దంశెట్టి సురేష్ ప్రసాద్(35) అస్వస్థకు గురియై మృతిచెందారు. కాగా క్షేత్రపరిధిలోని సాక్షిగణపతి ఆలయం వద్ద అస్వస్థకు గురైన సురేష్‌ప్రసాద్‌కు ప్రాథమిక వైద్యం అందించేందుకు శ్రీశైలం ప్రాథమిక వైద్యశాలకు ఆటోలో తీసుకువచ్చారు. అయితే వైద్యశాల సిబ్బంది సకాలంలో స్పందించి వైద్యం అందించకుండా ఆటోలోనే దాదాపు 45 నిమిషాల పాటు ఉంచారు. ఆదేసమయంలో 108 సిబ్బంది వైద్యశాలకు చేరుకుని సురేష్‌ప్రసాద్‌ను వైద్యశాలలోనికి చేర్చుకోకుండా ఎందుకు ఆటోలోనే ఉంచారని వైద్యశాల సిబ్బందిపై ప్రశ్నించారు. వైద్యశాలలో విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బంది, 108 సిబ్బందికి సమన్వయలోపంతో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటు వైద్యశాలలో సేవలను గాలికి వదిలేశారని చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న డాక్టర్ షెహనాజ్ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

అప్పుల కుప్పగా రాష్ట్రం

- అధికారంలోకి వస్తే విభజన హామీలు నెరవేరుస్తాం
- పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి



మాట్లాడుతున్న షేక్ మస్తాన్‌వలి

నంద్యాల టౌన్, జనవరి 2 : ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల కుప్పగా మార్చిందని ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి ధ్వజమెత్తారు. మంగళవారం నంద్యాల డీసీసీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మస్తాన్‌వలి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక, డ్రగ్, మద్యం మాఫియా రాజ్యమేలుతున్నాయన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపేదవాడికి సంక్షేమ పథకం అమలు చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలోకి దిగుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదా, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీని అమలు చేస్తామన్నారు. రైతులకు రూ.3 లక్షల వరకు రుణమాఫీ, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, పునర్విభజన చట్టం హామీల అమలు వంటి వాటిని ప్రజలకు అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చింతల మోహన్‌రావు, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటిస్వామి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధుయాదవ్, పీసీసీ అధికార ప్రతినిధి వాసు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్ఐపై కేసు నమోదు

ఆదోని రూరల్, జనవరి 2: ఆదోని రిటైర్డ్ ఆర్ఐ హరినాథ్‌పై తాలుకా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. గత నెల 31వ తేదీన ఆరేకల్లు గ్రామ శివార్లలో పెద్దపెండేకల్లు రహదారిలో కారుతో ఎమ్మిగనూరు నుంచి ఆదోనికి ద్విచక్ర వాహనంపై వస్తున్న రిజ్వాన్ ఆలీ, జిలాన్ ఆలీలను ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకొంది. ఈ ప్రమాదంలో రిజ్వాన్ ఆలీకి తీవ్ర గాయాలై కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం బాధితుల ఫిర్యాదు మేరకు రిటైర్డ్ ఆర్ఐ హరినాథ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎర్రిస్వామి తెలిపారు.

దశరథరామిరెడ్డి అరెస్టు

- 2016 మే 31న సిద్దేశ్వరం అలుగు శంకుస్థాపన ఉద్యమంలో కేసు నమోదు
- వాయిదాలకు హాజరు కాకపోవడంతో అరెస్టు వారెంట్
- నంద్యాలలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రిమాండ్‌కు ఆదేశించిన ఆత్మకూరు జూనియర్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్



మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

ఆత్మకూరు, జనవరి 2: రాయలసీమ సాగునీటి సాధన సమితి వ్యవస్థాపకుడు బొజ్జా దశరథరామిరెడ్డిని మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. కొత్తపల్లి మండలంలోని సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై అలుగు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ 2016 మే 31న రాయలసీమ సాగునీటి సమితి ప్రజా శంకుస్థాపన కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది. అయితే ఇందుకు అనుమతి లేదని పోలీసులు ఎక్కడికక్కడే జనాన్ని కట్టడి చేశారు. దశరథరామిరెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు యత్నించారు. అయితే ఆయన పోలీసులకు చిక్కకుండా కపిలేశ్వరం వద్దకు చేరుకొని రాయలసీమ ప్రజాసంఘాల నాయకులతో సిద్దేశ్వరం అలుగు నిర్మాణ సాధనకై శంకుస్థాపన చేశారు. అనుమతి లేకుండా ఉద్యమానికి పిలుపునిచ్చి, పోలీసు విధులకు ఆటంకాలు కల్పించారంటూ బొజ్జ దశరథరామిరెడ్డితో పాటు వైఎన్.రెడ్డి, భాస్కర్, బుడ్డా శేషారెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డిలపై అప్పట్లో 147, 148, 188, 353, రెడ్‌విత్ 149 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆ రోజు పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి ముచ్చుమర్రి పోలీసుస్టేషన్‌కు తరలించి రాత్రి విడుదల చేశారు. ఈ కేసు గురించి ఆత్మకూరు జూనియర్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరుగుతున్నది. వాయిదాలకు దశరథరామిరెడ్డి హాజరు కావడం లేదని మెజిస్ట్రేట్ ఆయనకు అరెస్టు వారెంట్ జారీ చేశారు. దీంతో సోమవారం కొత్తపల్లి పోలీసులు ఆయన్ను నంద్యాల్లో అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. మెజిస్ట్రేట్ 14రోజుల పాటు రిమాండ్‌కు విధించారు. అంతకుముందు ఆయనకు ఆత్మకూరు సామాజిక వైద్య కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇదిలా వుంటే బొజ్జ దశరథరామిరెడ్డిని రిమాండ్‌కు తరలించే క్రమంలో సీపీఎం నాయకులు రాజశేఖర్, రణధీర్, నరసింహనాయక్ పోలీసుల వాహనానికి అడ్డంగా వెళ్లి ఆందోళన చేశారు. దీంతో వారిని కొత్తపల్లి, వెలుగోడు ఎస్సైలు హుసేన్‌బాషా, వెంకటప్రసాద్ పక్కకు తోసివేసి, దశరథరామిరెడ్డిని సబ్‌జైలుకు తరలించారు.



అరెస్టును అడ్డుకుంటున్న సీపీఎం నాయకులు

రాయలసీమ ప్రజల ఆకాంక్షలను గుర్తించాలి

రాయలసీమ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రభుత్వాలు గుర్తించాలని బొజ్జ దశరథరామిరెడ్డి అన్నారు. తన అరెస్టు నేపథ్యంలో ఆత్మకూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2016 మే 31వ తేదిన సిద్ధేశ్వరం అలుగు నిర్మాణ సాధనకు తాము శాంతియుత ఉద్యమిస్తే పోలీసులు రోడ్లను సైతం ధ్వంసం చేసి అడ్డుకొనే ప్రయత్నం చేశారని అన్నారు. అప్పట్లో తనను అదుపులోకి తీసుకున్నప్పటికీ ఎలాంటి కేసులులేవని వెంటనే విడుదల చేశారని చెప్పారు. ఆ తర్వాత కేసు నమోదు చేసిన సంగతి తనకు తెలియదని అన్నారు. రాయలసీమ రైతాంగం కోసం జైలుకైనా వెళ్లేందుకు సిద్ధమైనట్లు వివరించారు. పాలకులకు రాయలసీమ ప్రజల ఆశలు, ఆకాంక్షలు ఏమాత్రం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

దుకాణంలో చోరీ

- రూ.1.40 లక్షల

విలువైన సిగరెట్ బండిల్స్ అపహరణ

నంద్యాల క్రైం, జనవరి 2: నంద్యాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ దుకాణంలో దొంగలు పడ్డారు. సంజీవనగర్ సూరజ్‌గ్రాండ్ హోటల్ సమీపంలో జాకీర్ హుసేన్ అనే వ్యక్తి కిరాణం దుకాణం నడుపుకుంటున్నాడు. మంగళవారం తెల్లవారుజామున దొంగలు పడి దుకాణంలో ఉన్న రూ.1.40 లక్షల విలువైన సిగరెట్ బండిళ్లను ఎత్తుకెళ్లారు. ఉదయం దుకాణానికి వచ్చిన యజమాని జాకీర్‌హుసేన్ దొంగతనం జరిగిన విషయం గ్రహించి లబోదిబోమంటూ నంద్యాల టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వ్యక్తి ఆత్మహత్య

కర్నూలు, జనవరి 2: వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కల్లా వీధికి చెందిన బాబా ఫకృద్దీన్ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య నాజియా కొద్ది కాలం క్రితం భర్తతో గొడవ పడి పుట్టింటికి వెళ్లిపోయింది. బాబా ఫకృద్దీన్ తాగుడుకు బానిసయ్యాడు. భార్య వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైన ఆయన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి ముంతాజ్‌బీ గుర్తించి స్థానికుల సాయంతో ఆసుపత్రిలో చేర్పించింది. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పవన్ కుమార్ తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

శిరివెళ్ల, జనవరి 2 : మండలంలోని యర్రగుంట్ల గ్రామానికి చెందిన కందుకూరి హుసేన్‌బీ(40) ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. కందుకూరి హుసేన్‌బీ ఈ నెల 1వ తేదీ రాత్రి ఇంటిపై ఉన్న విద్యుత్ తీగలను సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది. బాధితురాలిని కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అప్పటికే హుసేన్‌బీ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారన్నారు. మృతురాలి భర్త మహబూబ్ హుసేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్ వెల్లడించారు.

నిందితుడి అరెస్టు

చాగలమర్రి, జనవరి 2: చాగలమర్రి గ్రామంలోని కూలూరు రహదారిలో అస్లాం అనే యువకుడి హత్యలో వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి కర్నూలు జూనియర్ హోమ్‌కు తరలించినట్లు ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతనాయక్, ఎస్ఐ రమణయ్య తెలిపారు. అస్లాం తన సమీప బంధువు(మైనర్)తో కలసి మద్యం తాగేందుకు వెళ్లారు. అక్కడ ఆ ఇద్దరి మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ క్రమంలో కూరగాయలు తరిగే కత్తితో అస్లాంను పొడిచి హత్య చేశాడు. మృతుడి తల్లి నసిమూన్ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వయసు 17 సంవత్సరాలు కావడంతో మైనర్‌గా గుర్తించి కర్నూలు జూనియర్ హోమ్‌కు తరలించినట్లు తెలిపారు.

పెద్దాసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు

» క్యాజువాల్టీలో విధులకు గైర్హాజరైన వైద్యులు
» మెమో జారీ చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్
» 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం

కర్నూలు(హాస్పిటల్), జనవరి 2: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రాత్రిళ్లు, తెల్లవారు జామున ఆకస్మిక తనిఖీ చేయాలని నిర్ణయించారు. మంగళవారం రాత్రి ఆసుపత్రిలోని క్యాజువాల్టీ మాతా శిశు సంరక్షణ కేంద్రం, గైనిక్, ఎమర్జెన్సీ విభాగాల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అత్యవసర విభాగమైన క్యాజువాల్టీలో తనిఖీ చేయగా, మెడిసిన్ విభాగానికి చెందిన ఐదో యూనిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ విధుల్లో లేకపోవడంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాజువాల్టీలో రోగుల రద్దీని దృష్టిలో పెట్టుకుని సర్జరీ, ఆర్థో, మెడిసిన్ విభాగాలకు చెందిన వారు ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలని న్యూ ఇయర్ సందర్భంగా సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. కానీ మంగళవారం క్యాజు వాల్టీ తనిఖీలో మెడిసిన్ వైద్యుల్లో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉన్నారు. మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ విధుల్లో లేరు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసి 24 గంటల్లో వివరణ ఇవ్వాలని మెమో జారీ చేశారు. తనిఖీల్లో హాస్పిటల్స్ అడ్మినిస్ట్రేటర్స్ డాక్టర్ శివబాల ఉన్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



కేఈ రాంబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కిరణ్మయి

కోడుమూరు, జనవరి 2: వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని ఎస్సీ సెల్ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నేషపోగు కిరణ్మయి అన్నారు. మాజీ సర్పంచు కేఈ రాంబాబు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు హేమాద్రిరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎల్లప్పనాయుడు, కర్నూలు పార్లమెంటు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఇంతియాజ్‌ను ఆమె మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం పాటు పడతాన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జయకృష్ణ, గౌరీ, పూర్ణచంద్రరావు, తులసి తదితరులు పాల్గొన్నారు.

నగదు బహుమతి ప్రదానం

గూడూరు: నూతన సంవత్సరం పురస్కరించుకొని చనుగొండ్ల గ్రామంలో మంగళవారం పరుగు పందెం పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్సీ సెల్ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నేషపోగు కిరణ్మయి రూ.12 వేలు నగదును అందజేశారు. పోటీలను అనంతరం గ్రామంలోని వృద్ధులకు ఆమె చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ సుంకులమ్మ, వేమన్న, డానియల్, దేవరాజు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న రాష్ట్ర నోడల్ ఆఫీసర్ రవీంద్రా రెడ్డి

ఓర్వకల్లు, జనవరి 2: పేదలు ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర నోడల్ ఆఫీసర్ రవీంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఓర్వకల్లులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నోడల్ ఆఫీసర్ రవీంద్రారెడ్డితోపాటు డీఎంహెచ్‌వో డాక్టర్ బి.రామగిడ్డయ్య, పీవో ఆర్‌బీఎస్‌కే హేమలత, పీఈఎంవో ప్రమీళ దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకే ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగేశ్వరమ్మ, ఎంపీపీ తిప్పన్న, జడ్పీటీసీ రంగనాథగౌడు, తహసీల్దార్ శివప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో శివనాగప్రసాద్, ఈవోఆర్‌డీ సుబ్బరాయుడు, వైద్యులు సుగుణశ్రీ, రతన్‌సింగ్, అమర్నాథ్ రెడ్డి, కేవీఎస్ ప్రసాద్, డీఈఎస్‌వో చంద్రశేఖర్ రెడ్డి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

6న జూనియర్ హాకీ బాలుర ఎంపిక

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 2: స్థానిక ఎస్టీబీసీ కాలేజీ మైదానంలో ఈనెల 6వ తేదీ ఉదయం 11 గంటలకు జూనియర్ బాలుర హాకీ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని హాకీ కర్నూలు కార్యదర్శి దాసరి సుధీర్ మంగళవారం తెలిపారు. ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు 1.1.2005 తర్వాత జన్మించిన వారై ఉండాలని, క్రీడాకారులు హాకీ ఇండియాలో రిజిస్ట్రేషన్ అయి ఉండాలన్నారు. ఆధార్‌కార్డు, పుట్టినతేదీ సర్టిఫికెట్‌తో హాజరు కావాలన్నారు. ఎంపికైన జిల్లా జట్టు ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు తిరుపతి జిల్లాలో జరిగే 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ జూనియర్ హాకీ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని తెలిపారు.

● **6న జూనియర్ బాలకల హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక:** స్థానిక బీ.క్యాంపు క్రీడా మైదానంలో ఈనెల 6న ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ జూనియర్ బాలికల అండర్-19 జట్లకు క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం కార్యదర్శి పి.సువర్ణ మంగళవారం తెలిపారు. బాలికలు 2004 సంవత్సరంలో జన్మించిన వారై ఉండాలన్నారు. ఎంపికైన క్రీడాకారుల జట్టు ఈ నెల 12, 13 తేదీల్లో రాజంపేటలో నిర్వహించే 45వ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ బాలికల పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు.

9న జిల్లా స్థాయి పోటీలు

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 2: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ నెల 9న 15-29 సంవత్సరాల వయస్సు వారికి జిల్లా స్థాయి పోటీలు నిర్వహి స్తున్నట్లు సెట్కూరు సీఈవో రమణ తెలిపారు. వక్తృత్వ, దేశభక్తి గీతాలు, పోస్టర్ మేకింగ్, షార్ట్‌ఫిల్మ్, ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల యువకులు పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ, చిరునామా, విద్యార్హత, వాట్సాప్ మొబైల్ నెంబరు, ఆధార్ నెంబర్ల వివరాలను ఈనెల 6వ తేదీలోపు గూగుల్ ఫాం Https://bitly/knlnyd2024లో నమోదు చేసుకోవాలని సీఈవో తెలిపారు. విజేతలకు స్వామి వివేకానంద జయంతి రోజు బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు.

5న కొత్తపల్లిలో దేవర

కోడుమూరు(రూరల్), జనవరి 2: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రాములమ్మ, వాసుదేవమ్మ దేవతల దేవర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఇందులో భాగంగా 4న అమ్మవార్ల విగ్రహ ఊరేగింపు, పొంగులొట్టి, పూలతొట్టి కార్యక్రమం, రాత్రి చెక్క భజన ఉంటుందన్నారు. 5న ఉదయం బోనాలతో తరలివెళ్లి ఆలయాలలో అమ్మవార్లకు పూజలు నిర్వహిస్తామని తెలిపారు. తొమ్మిది ఏళ్ల అనంతరం నిర్వహిస్తున్న దేవర ఉత్సవాలకు ఆలయాలను ముస్తాబు చేస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.



వాసుదేవమ్మ అమ్మవారు

సమస్యల కాలనీలు

» సతమతమవుతున్న జనాలు



ఇళ్ల మధ్య నిలిచిన మురుగు నీరు

కల్లూరు, జనవరి 2: కార్పొరేషన్ పరిధిలోని కల్లూరు అర్బన్ వార్డులలో అనేక కాలనీలు సమస్యలతో సతమతమవుతున్నాయి. దాదాపు 20 ఏళ్ల క్రితం కార్పొరేషన్‌లో విలీనం చేసినా మౌలిక వసతుల కొరతతో ఇప్పటికీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 21వ వార్డు పరిధిలోని సిండికేట్ బ్యాంక్ కాలనీ, న్యూ ఎన్‌జీఓ కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీలలో సమస్యలు తిష్ట వేశాయి. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 21వ వార్డులోని ఎఫ్‌సీఐ కాలనీలో రెండు నెలల క్రితం రహదారి నిర్మాణానికి గుంతలమయమైన రహదారిపై కంకర రాళ్ల పోశారు. కొత్తగా దారి వేసేందుకు పనులు చేపట్టినా అవి మధ్యలోనే ఆగిపోయాయి. ఉన్నదారిని అధ్వానంగా మారడంతో కంకర రాళ్లపై రెండు నెలలుగా జనాలు రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా రహదారి పనులు త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నారు. సిండికేట్ బ్యాంక్ కాలనీ, మహావీర్ కాలనీ సమీపంలోని ఉద్యానవనం ప్రజలకు ఆహ్లాదం పంచడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్క్‌లో వాకింగ్ ట్రాకర్‌పై ముళ్లపొదలు కమ్మేశాయి. ప్రజలు సేదతీరేందుకు ఏర్పాటు చేసిన బెంచీలు శిథిలమయ్యాయి. ఆటవస్తులువులు పాడయ్యాయి. న్యూ ఎన్‌జీఓ కాలనీలో డ్రైనేజీలు లేక ఖాళీ స్థలాల్లో మురుగు నిల్వ చేరి కుంటలను తలపిస్తున్నాయి. కాలనీలలో పందుల సంచారం అధికమైందని, ఈగలు, దోమల వ్యాప్తితో ప్రజలు రోగాల బారినపడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వార్డులో సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఎఫ్‌సీఐ కాలనీలో కంకర తేలిన రోడ్డు

ఆ గ్రామాలకు బస్సులు బంద్

» డోన్ వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న ప్రజలు

కల్లూరు, జనవరి 2: ఆరు గ్రామాల ప్రజలు డోన్‌కు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా బస్సులు బంద్ చేశారని ఉలిందకొండ, ఎర్రకత్వ, కొల్లంపల్లితాండ, యాపర్లపాడు, చెట్లమల్లాపురం, నాయకల్లు, కొంగన పాడు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత పదిరోజులుగా ఆయా గ్రామాల నుంచి డోన్‌వైపు ప్రయాణించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉలిందకొండ గ్రామం మీదుగా ప్రతిరోజూ దాదాపు 182 సింగిల్ బస్సు సర్వీసులు తిరిగేవని ఉలిందకొండ నుండి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులు మొదలుపెడుతున్నామని రోడ్డును తవ్వి మూసివేశారన్నారు. పనులు ఎప్పుడు మొదలవుతాయో తెలియదని కాని ప్రయాణికులకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇలాచేయడం తగదన్నారు. ఇప్పటికైనా రైల్వే, ఆర్టీసీ అధికారులు ఆరు గ్రామాల ప్రజలు ప్రయాణానికి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూపాలని కోరుతున్నారు.



ఉలిందకొండ నుంచి డోన్‌కు వెళ్లే రహదారి రైల్వేగేటు సమీపంలో తవ్వేసిన రోడ్డు

మెలకువలు పాటిస్తేనే ఉద్యానసాగులో లాభాలు

జిల్లా అధికారి రామాంజనేయులు

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 2: జిల్లాలో సాగవుతున్న అరటి, మామిడి, నిమ్మ, జామ, చీని తదితర ఉద్యాన పంటల్లో అధిక దిగుబడి, గిట్టుబాటు ధర లభించాలంటే.. మెలకువలు పాటించాలని ఉద్యాన శాఖ జిల్లా అధికారి రామాంజనేయులు మంగళవారం తెలిపారు. అరటిలో ప్రస్తుతం వైరస్ తెగులు వ్యాప్తి చెందడంతో పాటు రసం పీల్చు పురుగులు ఉన్నాయని, వాటి నివారణకు ఏసీఫేట్-1.5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. అవిశ లాంటి త్వరగా పెరిగే మొక్కలకు తోట చుట్టూ మూడు, నాలుగు వరుసలు నాటుకుంటే వేడి గాలులను అడ్డుకుంటాయని అన్నారు. చీని, నిమ్మ తోటల్లో చెట్లపై మంగు నివారణకు డైకోఫాల్ 3 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని అధిక వేడి నుంచి చెట్లను కాపాడుకోవడానికి పాదల్లో ఎండు ఆకులు వరిపొట్టు పోసుకోవాలని, అదే విధంగా లీటరు నీటికి 20 గ్రాముల సున్నం కలిపిన ద్రావణాన్ని పల్చటి తెల్లటి పొర ఏర్పడే విధంగా చెట్లపైనా, కాయపైన పిచికారి చేయాలని తెలిపారు. జామలో బెరడుతొలిచే పురుగు నివారణకు కాండం రంధ్రాల్లో 5 మి.లీ డైక్లోరోవాస్, కిరోసిన్ పోసి బంకమట్టితో పూడ్చాలని సూచించారు. సపోట, లేత తోటలకు తప్పనిసరిగా నీరు పెట్టాలని, ముదురు తోటలకు అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలని తెలిపారు.

పెట్రోల్ కోసం పరుగులు



పెట్రోల్ బంకు వద్ద బారులుదీరిన వాహనదారులు

కర్నూలు(అర్బన్), జనవరి 2: పెట్రోల్ కోసం మంగళవారం రాత్రి నగరవాసులు బంకుల వద్దకు ఒక్కసారిగా పరుగులు తీశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన హిట్ అండ్ రన్ చట్టం కారణంగా దేశవ్యాప్తంగా ఉన్న ట్రక్ డ్రైవర్లు ఆకస్మిక సమ్మెకు వెళ్తున్నారన్న వార్తలు సోషల్‌మీడియాలో రావడంతో వాహనదారులు పెట్రోల్ బంకులకు భారీగా తరలివెళ్లారు. మంగళవారం సాయంత్రం నుంచి ఒక్కసారిగా వాహనదారులు పెట్రోల్ కోసం ఉరుకులు పరుగులు తీశారు. అయితే పెట్రోల్ బంకులు మూతపడవని, యథావిధిగా పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉంటాయని పలువురు పెట్రోల్ బంకుల యజమానులు పేర్కొన్నారు.

టీజీ భరత్ సమక్షంలో టీడీపీలో చేరిక



టీడీపీలో చేరిన వారితో టీజీ భరత్

కర్నూలు(అర్బన్), జనవరి 2: నగరంలోని 10వ వార్డుకు చెందిన రాంబో (ఇమ్రాన్), మన్సూర్ ఆలీఖాన్, ఖలీమ్‌ల ఆధ్వర్యంలో కొందరు నాయకులు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. అలాగే 47వ వార్డుకు చెందిన యువకులు సురేష్, జనార్ధన్, పోతురాజు, బాబు టీంలు ఎస్సీసెల్ నాయకులు శివన్న, ఏసు ఆధ్వర్యంలో టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి ఆయన కండువా కప్పి పార్టీలోకా ఆహ్వానించారు. ఈసందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ధరలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ధరలు నియంత్రణలో ఉంటాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇంజార్, జాకీర్, షేక్షా, జుబేర్, మణిప్రకాష్, కర్ణ దినేష్, మోహన్ పాల్గొన్నారు.

నేడు ముస్లింల ఆత్మీయ సదస్సు

కల్లూరు, జనవరి 2: పాణ్యం నియోజకవర్గ ముస్లిల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు టీడీపీ పాణ్యం, నందికొట్కూరు ఇన్‌చార్జిలు గౌరుచరిత, గౌరు వెంకటరెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కల్లూరు లోని సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటలకు నిర్వహించనున్న ముస్లింల ఆత్మీయ సదస్సుకు కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపుని చ్చారు. ఈకార్యక్రమానికి మాజీ శాసనమండలి చైర్మన్ షరీఫ్, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్రశివానందరెడ్డి, పాణ్యం నియోజకవర్గ పరిశీలకుడు అత్తర్ చాంద్‌బాషా హాజరవుతారన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు సదస్సును విజయవంతం చేయాలని గౌరు దంపతులు పిలుపునిచ్చారు.

ఘనంగా ఏబీ బర్ధన్ వర్ధంతి



ఏబీ బర్ధన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

కర్నూలు(కల్చరల్), జనవరి 2: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ 8వ వర్ధంతి సభను మంగళవారం నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకుడు కే జగన్నాథం మాట్లాడుతూ బర్ధన్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నాయకులు స్థాయి కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాసులు, మల్లన్న, సోమన్న, బాబయ్య, రామచంద్ర, మల్లికార్జున పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన



కబడ్డీ ఆడి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

గూడూరు జనవరి 2: తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 22 రోజుకు చేరుకోంది. మంగళవారం గూడూరులో అంగన్ వాడీలు కబడ్డీ ఆడి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె మోహన్, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ ప్రాజెక్టు నాయకురాలు అరుణ, సుహాసిని, మద్దమ్మ, ఇందుమతి మాట్లా డుతూ అంగన్‌వాడీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేకపోతే ఆందోళను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు మాణిక్యమ్మ, రత్నమ్మ, అనంతమ్మ, రాజేశ్వరి, సరోజమ్మ, కళావతి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం

గూడూరు, జనవరి 2: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని గుడిపాడు గ్రామంలో టీడీపీ నాయకుడు మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పరుగు పందెం పోటీలు నిర్వహించారు. మంగళవారం గుడిపాడులో పరుగు పందెం విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మొదటి విజేతగా గజేంద్రకు రూ.5వేలు నగదు, రెండో విజేతగా సురేష్ రూ.3వేలు, మూడో విజేతగా చిన్నకు రూ.2వేలు దాతలు మహేశ్వరరెడ్డి, ఎర్రమల, ఏసులు అందజేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కర్నూలు, జనవరి 2: నగరంలో కోడుమూరు రోడ్డులో డ్రైవర్స్ కాలనీ వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన సుధాకర్ (36) మృతి చెందాడు. పర్ల గ్రామా నికి చెందిన ఈయన తన చిన్నాన్న కొడుకుతో కలిసి కర్నూలులో దుప్పట్లు విక్రయిస్తుంటాడు. డిసెంబరు 31న దుప్పట్లు విక్రయించి ఇంటికి వెళ్తుండగా.. ఓ వాహనం ఢీకొట్టింది. ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించగా.. కోలుకోలేక మృతి చెందాడు. కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

కర్నూలు, జనవరి 2: నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉల్చాల జంక్షన్ వద్ద తెలంగాణ మద్యం విక్రయిస్తున్న నిందితుడు మజీద్‌బాషాను పోలీసులు అదుపులో తీసుకున్నారు. తెలంగాణ నుంచి మద్యం కొనుగోలు చేసి అక్రమంగా విక్రయిస్తున్న ఆయనను అరెస్టు చేసి 12 మద్యం క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శంకరయ్య తెలిపారు.

తలకిందులుగా మున్సిపల్ కార్మికుల నిరసన

గూడూరు జనవరి 2: మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె గూడూరులో 8వ రోజుకు చేరుకోంది. మంగళవారం గూడూరులోని పాత బస్టాండ్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరంలో మున్సి పల్ కార్మికులు తలకిందులుగా వేలాడుతూ వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె మోహన్ మా ట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించుకున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శాంతన్న, మనోహరమ్మ, గుంతన్న, సువర్ణమ్మ, వెంకటేశ్వరమ్మ, సూర్యశేఖర్ పాల్గొన్నారు.



తలకిందులుగా నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

సీమ హక్కులు అడిగితే అక్రమ అరెస్టులా?

బొజ్జా అరెస్టుపై ఆర్వీపీఎస్ ధ్వజం



మాట్లాడుతున్న ఆర్పీఎస్ నాయకులు

కర్నూలు(అర్బన్), జనవరి 2: రాయలసీమ హక్కులు అడిగితే రాయలసీమ ఉద్యమ నేత బొజ్జా దశరథ రామిరెడ్డిని అక్రమ అరెస్టు చేయడం ఎంత వరకు సమంజమని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ ప్రశ్నించారు. మంగళవారం నగరంలోని ఏ క్యాంప్‌లో ఆ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బొజ్జా దశరథ రామిరెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. బొజ్జా దశరథ రామిరెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గూడూరు సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కే.మార్కాపురంలోనే మాకు ఓటుహక్కు కావాలి

ఒకే ఇంట్లో 8 ఓట్లు తొలగించేందుకు పన్నాగం

కల్లూరు, జనవరి 2: కల్లూరు మండలం కే.మార్కాపురం గ్రామంలోనే తమకు ఓటు హక్కు కావాలని ఆ గ్రామవాసి దస్తగిరి డిమాండ్ చేశారు. కే.మార్కాపురం గ్రామ సర్పంచు, వైసీపీ బీఎల్ఓ కలిసి దస్తగిరి కుటుంబం గ్రామంలో లేరని, వారికి చెందిన 8 ఓట్లు తొలగించాలని తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. దీంతో తహసీల్దారు దస్తగిరి కుటుంబానికి ఫారం-14 ఇచ్చి విచారణ నిమిత్తం కార్యాలయానికి పిలిపించారు. మంగళవారం దస్తగిరి కుటుంబ సభ్యులతో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని నాకు ఊర్లో ఇళ్ళు, పొలం, కల్లం ఆస్తులు ఉన్నాయని, కే.మార్కాపురంలోనే నాకు ఓటుహక్కు ఉండాలని తహసీల్దారుకు సూచించారు. సర్పంచు, వైసీపీ బీఎల్ఓ కల్పిం చుకుని గత కొన్ని రోజులుగా ఊర్లోలేరని, అందుకే ఓటుహక్కు తొలగించాలని వాగ్వాదానికి దిగినట్లు గ్రామస్థులు తెలిపారు. దీంతో తహసీల్దారు ఇరువురికి సర్దిచెప్పి విచారణ చేయిస్తామన్నారు.

ఇస్రో విజయం హర్షిస్తూ మిఠాయిలు పంపిణీ

కర్నూలు(కల్చరల్), జనవరి 2: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కొత్త సంవత్సరం తొలిరోజునే పీఎస్ఎల్వీ-పీ58 విజయవంతంగా ప్రయోగించడాన్ని హర్షిస్తూ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర ఆధ్వ ర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. మంగళవారం రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర మాట్లాడుతూ పీఎస్ఎల్వీ-పీ58 ఉపగ్రహ ప్రయోగం విజయంతో దేశం అగ్రదేశాల సరసన చేరుకున్నదని అన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి యాదవ్, కోశాధికారి లోకేశ్వరయ్య, అధికార ప్రతినిధి రామాంజినేయులు, మధుగౌడ్ పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

సి.బెళగల్, జనవరి 2: వీఆర్‌ఏలు ఈనెల 5వ తేదీన చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సంఘం నాయకుడు వీరేష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మండల వీఆర్ఏల సంఘం నాయకుడు వీరేష్ మాట్లాడుతూ వీఆర్‌ఏలను వీర్వోలుగా పదోన్నతి ఇవ్వాలని, రూ.26000 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు

సి.బెళగల్, జనవరి 2: ప్రభుత్వ స్థలాలను కాపాడాలని టీడీపీ మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, మాజీ ఎంపీటీసీ ధనుంజయుడు, మాజీ సర్పంచ్‌లు మంగళవారం తహసీల్దార్ శేషఫణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిమ్మప్ప మాట్లాడుతూ మండల కేంద్రంలో ఖాళీ స్థలం కనబడితే చాలు వైసీపీ నాయకులు ఆక్రమించుకుని బంకులను ఏర్పాటు చేసి అద్దెలకు ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలను ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజు, వెంకటప్ప, వెంకటేశ్వర్లు, గఫూస్, సోమన్న పాల్గొన్నారు.

పోలకల్లులో పంట కోత ప్రయోగం

సి.బెళగల్, జనవరి 2: మండలంలోని పోలకల్లు గ్రామంలో మంగళవారం రైతుల పొలాల్లో మండల గణాంకాధికారి ఆదినారాయణ, మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్ పంటకోత ప్రయోగం చేపట్టారు. ఈసందర్భంగా మండల గణాంకాధికారి ఆదినారాయణ మాట్లాడుతూ పోలకల్లు గ్రామానికి చెందిన రైతులు క్రిష్ణదొడ్డి ఎత్తిపోతల పథకం కింద కొర్రపంటను సాగు చేశా రు. ఎకరానికి 10 క్వింటాలు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమం లో ఎంపీఈవోలు సిద్దు, వెంకటేశ్వర్లు, వీఆర్వోలు రఫీ, తిమ్మన్న పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు పంచలింగాల విద్యార్థి

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 2: గత నవంబరు 24 నుంచి 26వ తేదీల్లో ఇల్లూరు జిల్లాలో 67వ రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలు నిర్వహించగా.. అందులో కర్నూలు జిల్లా జట్టుకు తృతీయ స్థానం లభించింది. పంచలింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎం.మణికాంత్ విద్యార్థి ప్రతిభ కనబరిచి ఏపీ సెపక్‌తక్రా జట్టుకు అండర్-17 విభాగంలో ఎంపికయ్యారు. ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఎం.మణికాంత్ పాల్గొంటారు. మంగళవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.చంద్రశేఖర్, పీడీ శ్రీనివా సులు, పీఈటీ చంద్రయ్య, పీఆర్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణానిధి మూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రదర్శన ఎంపిక

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 2: ఇటీవల కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో కర్నూలు జిల్లా పరిషత్ హైస్కూల్ గోనెగండ్ల మండలా నికి చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు కె.విజయకుమార్ ప్రదర్శించిన సైన్స్ బోధనా వ్యూహాలు అనే రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. అంతేగాకుండా త్వరలో జరగబోయే సదరన్ ఇండియా సైన్స్ ఫేర్‌కు ఎంపిక చేశారు. మంగళ వారం విజయకుమార్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రంగమ్మలు అభినందించారు.

ఆదోని

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

జగన్ పతనం ఖాయం: తిక్కారెడ్డి



చెట్నహళ్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న తిక్కారెడ్డి

మంత్రాలయం, జనవరి 2: మూడు నెలల్లో జగన్ రెడ్డి ప్రభుత్వ పతనం ఖాయమని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్, క్లస్టర్ ఇన్‌చార్జి ఎల్లారెడ్డి, తిక్కస్వామి, బెస్త ఈరన్న, విజయరామిరెడ్డి, అశోక్ రెడ్డి, పవన్‌ల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు. టీడీపీ నాయకులు అండె హనుమంతు, రాగన్న, మేకల వెంకటేశ్, నాగరాజు, యేబు, చిన్న భీమన్న, శివ, పూజారి మల్లేష్, హుశేన్‌స్వామి, శ్రీరాములు, హనుమంతు, ఉరుకుందు, మేకల ఈరన్న, శివ, వసంత, జయరాముడు, నాగేంద్ర, నరసింహులు, మేకల ఈరన్న, రవి, రామదాసు పాల్గొన్నారు.

ఆదోని: ముస్లింలను వైసీపీ ప్రభుత్వ కల్లబొల్లి మాటలతో మభ్యపెడుతున్నారని మాజీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని మైనారిటీ కాలనీలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి మహిళలకు వివరించారు. టీడీపీ నాయకులు గోపాల్, మురళీకృష్ణ, డా మహబూబ్, అల్తాఫ్, షేక్ జిలాన్, ఖాదర్ బాషా, సలీం బాషా, ముస్తఫా పాల్గొన్నారు.

మంత్రాలయంలో ప్రముఖులు



లోక్ అదాలత్ చైర్మన్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

మంత్రాలయం, జనవరి 2: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నూలు లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, కర్నూలు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ జడ్జి శ్రీనివాస్ మంగళవారం రాత్రి మంత్రాలయం వచ్చారు. వీరికి మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహ మూర్తి, ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు.

రేషన్ పంపిణీలో అక్రమాలు అరికట్టాలి

ఆదోని టౌన్, జనవరి 2: రేషన్ పంపిణీలో అక్రమాలను అరికట్టాలని బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ నాగరాజ్ గౌడ్, మండల అధ్యక్షుడు వేణుగోపాల్ డిప్యూటీ తహసీల్దార్ వలి బాషాకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడికి 1/2 కేజీ బియ్యం తక్కువ పంపిణీ జరుగుతోందని, రేషన్ పంపిణీ సమాచారాన్ని ఆయా వార్డు వలంటీర్లు ప్రజలకు ముందస్తు సమాచారం అందించాల్సి ఉండగా, వారు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ బీజేపీ మండల ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనుగోలు

వెల్దుర్తి, జనవరి 2: మండలంలో రైతులు పండించిన కందులను నాఫెడ్ వారు మార్క్ ఫెడ్ ద్వారా రైతు భరోసా కేంద్రాలలో కొనుగోలు చేస్తారని మండల వ్యవసాయ అధికారి అక్బర్‌బాషా తెలిపారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంట నమోదు చేసుకున్న రైతులు మాత్రమే అర్హులన్నారు. నాఫెడ్ రైతులకు ఉచితంగా గన్ని సంచులు, రవాణా ఖర్చులు చెల్లించి మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు చేస్తారని పేర్కొన్నారు.

సీసీ రోడ్లు సరే.. డ్రైనేజీలు ఏవీ..?

మద్దికెర, జనవరి 2: స్థానిక సాయినగర్, రామ్‌నగర్ కాలనీల్లో డ్రైనేజీలు వేయకుండా సీసీ రోడ్లు వేస్తున్నారని టీడీపీ పంచాయతీ సభ్యులు ఎన్.లక్ష్మీనారాయణ, ఉషా చంద్రశేఖర్‌గౌడు తెలిపారు. మంగళవారం స్థానిక గ్రామ సచివాలయంలో సర్పంచ్ బండారు సుహాసిని అధ్యక్షతన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ్‌నగర్ కాలనీల్లో రోడ్డు వేసినప్పటికీ డ్రైనేజీలు లేకపోవడం వల్ల వర్షం వస్తే నీరు ఇళ్లల్లోకి ప్రవేశిస్తోందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు డి.మురళీధర్ రెడ్డి, ఈవోఆర్‌డీ మద్దిలేటి స్వామి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

ఆస్పరి, జనవరి 2: అంగన్‌వాడీల వేతనాల పెంపుకై రేపు కర్నూలులో జరిగే కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి, సీపీఎం మండల నాయకులు బాలకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని 22వ రోజున స్థానిక బస్టాండ్ ఆవరణలో రాస్తారోకో నిర్వహించారు. ఏఐటీయూసీ మండల అధ్యక్షులు హనుమంతు, రంగస్వామి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి పాల్గొన్నారు.

బొజ్జా అరెస్టు అన్యాయం

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 2: రాయలసీమ ఉద్యమ నేత బొజ్జా దశరథ రామిరెడ్డిని పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాయల సీమ తాగునీటి సంఘం నాయకుడు ఆదినారాయణ అన్నారు. ఆయన మంగళ వారం మాట్లాడుతూ కార్యాలయంలో పోలీసులు అక్రమంగా బొజ్జా దశరథ రామిరెడ్డిని అరెస్టు చేశారన్నారు. తాగునీటి ప్రాజెక్టులపై, రాయలసీమ హక్కులపై మాట్లాడితే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. వెంటనే ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

ఆలూరు రూరల్, జనవరి 2: ఖరీఫ్, రబీలో పంటలు నష్టపోయిన రైతుల ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ టీడీపీ జిల్లా కార్యదర్శి మోక మల్లయ్య, సీనియర్ నాయకులు, కటారు కొండ సీనప్ప, గోనెగండ్ల అంజనేయ అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు లేక, పంట లు చేతికి రాక, అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం వేదవతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఈసమావేశంలో నాయ కులు నరసింహులు, బాషా, సోమశేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

తుగ్గలి, జనవరి 2: పేదలందరికీ మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి భాస్కర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎద్దులదొడ్డిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అకస్మికంగా తనిఖీ చేసి రోగులకు వైద్యులు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సావిత్రి, వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి, వైద్యులు ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యల పరిష్కారంలో జగన్ విఫలం

» మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు, జనవరి 2: అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించడంలో సీఎం జగన్ విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేస్తున్న సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సమ్మెలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు వారికి అక్కడికే భోజనాలు తెప్పించి వడ్డించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముగతి ఈరన్న గౌడ్, ముల్లా కలిముల్లా, భార్గవ్, బాలరాజు, సీపీఎం నాయకులు గోవిందు, సీపీఐ నాయకులు రంగన్న, సీఐటీయూ నాయకులు రాముడు, ఏఐటీయూసీ నాయకులు తిమ్మగురుడు, అంగన్ వాడీ యూనియన్ నాయకురాళ్లు గోవర్ధనమ్మ, కృష్ణవేణి, నాగశిరోమణి, పద్మమ్మ, గ్రేషమ్మ, శైలజ, నీరజలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల పోరాటాలకు అండగా ఉంటాం : కేఈ శ్యాంబాబు

పత్తికొండ: అంగన్‌వాడీ వర్కర్ల పోరాటాలకు అండగా ఉంటామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ వర్కర్లు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కేఈ శ్యాంబాబు దీక్షాశిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. 22 రోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు అంగన్‌వాడీలకు మద్దతుగా టీడీపీ నిలుస్తుందని భరోసా ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో త్వరలో టీడీపీ అధికారం చేపట్టి అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరిస్తుందని స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, లోక్‌నాథ్, బీటీ గోవిందు, సోమ్లా నాయక్, విజయమోహన్‌రెడ్డి, శ్రీనివాసులుగౌడ్, మీరాహుసేన్ పాల్గొన్నారు.

● సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ అన్నారు. మంగళవారం పత్తికొండలో అంగన్‌వాడీ దీక్షాశిబిరంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. సీఐటీయూ నాయకులు కాశీవిశ్వనాథ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని: తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు రోడ్డుపై ఒంటి కాళ్లపై తపస్సు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ జిల్లా నాయకులు వెంకటమ్మ, వరలక్ష్మి, సరోజ, జానకీ మాట్లాడుతూ 22వ రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం చర్చలతో కాలయాపన చేస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు టి వీరేష్, లక్ష్మన్న, రామాంజనేయులు, అంగన్‌వాడీ వర్కర్లు పద్మా, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, రిజ్వాన, శారద, ఈరమ్మ పాల్గొన్నారు.

ఆలూరు రూరల్: అంగన్‌వాడీలపై ప్రభుత్వం బెదిరింపులకు దిగితే భయపడే ప్రసక్తే లేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కేపీ నారాయణస్వామి అన్నారు. మంగళవారం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 22వ రోజుకు చేరింది. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు దూడకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. అంగన్‌వాడీలకు సీపీఎం నాయకులు కృష్ణ, షైనా, గోవర్ధన్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు జయశ్రీ, నాయకు లు బాలరంగమ్మ, ప్రభావతి, భారతి, పరిమళ, లక్ష్మీ, సరస్వతి, సుజాత, వెంక టలక్ష్మీ పాల్గొన్నారు.

వెల్దుర్తి: పట్టణంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్వాడీ వర్కర్లు మంగళవారం వినూత్నంగా నిరసన తెలిపారు. క్రిష్ణగిరి మండల కార్యదర్శి చాందీని, వరలక్ష్మీ ఆధ్వర్యంలో అంగన్వాడీలు అభయాంజనేయస్వామి కూడలి వరకు ర్యాలీగా వెళ్లి దున్నపోతుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో విజయలక్ష్మీ, హరిత, సుజాత, జయలక్ష్మీ, వెంకటేశ్వరమ్మ తదిరులు పాల్గొన్నారు.

మంత్రాలయం: అంగన్‌వాడీ వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడితే ఊరుకునేది లేదని సీఐటీయూ మండల కార్యదర్శి జయరాజు, అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాళ్లు విశాలాక్షి, భీమేశ్వరి అన్నారు. మంగళవారం మంత్రాలయం ఐసీడీఎస్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె 22వ రోజుకు చేరింది. బుధవారం కర్నూలు కలెక్టరేట్ ముట్టడికి పెద్ద ఎత్తున తరలి వస్తున్నామని హెచ్చరించారు. ఈ సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్లు ద్రాక్షాయణి, లావణ్య, తులసమ్మ, మాధురి, అనిత, నరసమ్మ, రజియా, రుభియా, సుజాత, నాగవేణి, భారతి పాల్గొన్నారు.

పెద్దకడుబూరు: పెద్దకడబూరులోని ఆదోని ప్రధాన రహదారిలో అంగన్‌వాడీలు ఒంటి కాలిపై నిల్చొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు తిక్కన్న, పరమేష్, అంగన్వాడీ నాయకులు జయమ్మ, సుకన్య మాట్లాడుతూ అధికారంలోకి రావాడానికి పాదయాత్రలో హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. మహదేవి, లక్ష్మి, అరుణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

గోనెగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని అంగన్‌వాడీ వర్కర్లు అన్నారు. మంగళవారం గోనెగండ్లలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట అరగంట పాటు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్స హెల్పర్స్ యూనియన్ నాయకులు గోవర్ధనమ్మ, శైలజ, సీఐటీయూ జిల్లా నాయకులు అంజిబాబు, రామాంజినేయులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు, ఏపీడీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, సంఘం నాయకులు నీరజ, మల్లేశ్వరి, రామాలింగమ్మ, వరలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, కృష్ణవేణి, పుష్పావతి, జైతున్‌బీ పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో అంగన్‌వాడీలనుద్దేశించి మాట్లాడుతున్న జయనాగేశ్వరరెడ్డి



పత్తికొండలో మాట్లాడుతున్న కేఈ శ్యాంబాబు



ఆలూరులో దూడకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

మున్సిపల్ కార్మికుల నిరసన

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 2: సమస్యలు పరిష్కరించాలని కోరుతు మున్సిపల్ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాంగంగా కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్ వరకు కళ్లకు గంతలు కట్టుకొని ర్యాలీ నిర్వహించారు. సర్కిల్‌లో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ తాలుక అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు, ఐఎఫ్‌టీయూ జిల్లా రాజులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సీఎం జగన్ ఇచ్చిన హామీమేరకు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, గ్రాచ్యుటీ, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : సమాన పనికి సమాన వేతనం ఇవ్వలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎల్లప్ప, శివ, కౌల్, రాజ్, వీరేష్ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయకపోతే సమ్మెకు సిద్ధమన్నారు. కార్యక్రమంలో నాయకులు విజేంద్ర, నాగప్ప, లక్ష్మణ్, ఆనంద్, సల్మాన్, తిక్కయ్య, అల్లాబకాష్, ముక్తార్‌లు పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

ఆదోని: మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్ కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన ధర్నా మంగళవారానికి 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఈరన్న మాట్లాడుతూ పాదయాత్రలో సీఎం జగన్ ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలన్నారు.

పాలకుల విబేధాల వల్లే వ్యవసాయ సంక్షోభం

పత్తికొండ టౌన్, జనవరి 2: పాలకుల విధానాల వల్లే వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుపోయిందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. మంగళవారం స్థానిక సీఆర్ భవన్‌లో రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నూటికి 70 శాతం పైగా వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం, జిల్లా నాయకులు పంపన్నగౌడు, రాష్ట్ర నాయకులు రాజాసాహేబ్, లక్ష్మీరెడ్డి, జిల్లా నాయకులు తిమ్మయ్య, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఈరన్న, ఉమాపతి పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

తుగ్గలి, జనవరి 2: తుగ్గలిని కరువు మండలంగా ప్రకటించేంత వరకు ఆందోళనలు చేస్తామని టీడీపీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, సీపీఐ, సీపీఎం నాయకులు నబీ రసూల్, సుల్తాన్, శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఈ నెల 8వ తేదీన ఆర్డీవో కార్యాలయం ముట్టడిపై ముద్రించిన కరపత్రాలు విడుదల చేశారు. ఏటా కరువుతో రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం కన్నెత్తి కూడా చూడకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు మండలంగా ప్రకటించాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎన్నో నిరసనలు, ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు చక్రపాణి, వెంకటేశ్వర్లు, కొండారెడ్డి, ప్రతాప్ యాదవ్, శ్రీనివాసులు ఉన్నారు.

ఆరోగ్య సురక్షకు ఆదరణ కరువు

కోసిగి, జనవరి 2: కోసిగిలోని సచివాలయం-2 పరిధిలోని 3వ వార్డు ఎస్సీ కాలనీలోని మారెమ్మ దేవాలయం ముందు, ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమానికి ఆదరణ కరువైంది. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ఉదయం 11 గంటలైనా కూడా శిబిరానికి జనాలు రాలేదు. దీంతో వైద్య సిబ్బంది, మిగతా శాఖ అధికారులు ముచ్చట్లు పెట్టుకున్నారు. ప్రజలకు అవగాహన కల్పించకుండా ప్రభుత్వ నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆదోని రూరల్: రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత ప్రారంభించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి జనం కరువయ్యారు. మంగళవారం మండిగిరి -2 సచివాలయ పరిధిలో మల్లికార్జున పాఠశాలలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు లేక కుర్చీలన్ని ఖాళీగా దర్శనమి చ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడారు.

చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి

ఎమ్మిగనూరు, జనవరి 2: చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి చెందాడు. రెండు రోజుల క్రితం ఎమ్మిగనూరు డీఎస్పీ కార్యాలయంలో విధులు ముగించుకొని కానిస్టేబుల్ కిషోర్ బైక్‌పై ఇంటికి వెళ్తుండగా శిల్పా ఎస్టేట్‌లో బైక్ అదుపు తప్పి కింద పడ్డాడు. తలకు తీవ్రగాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యథాస్థానంలో పోయిన సొమ్ము

కోసిగి, జనవరి 2: కోసిగిలో ఓ చర్చి బీరువాలో ఉన్న రూ.9 లక్షల మేర డబ్బును దొంగలు దొంగిలించారు. ఇదే విషయంపై సంఘం చర్చి పెద్దలు కోసిగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే నాలుగు రోజుల తర్వాత మంగళవారం యథాస్థానంలో చర్చిలో బీరువాలో అపహరణకు గురైన డబ్బును పెట్టారు. ఎస్ఐ సతీష్‌కుమా ర్‌ను వివరణ కోరగా.. ఈ కేసు విచారణలో ఉందని, దొంగలను పట్టుకు నే పనుల్లో ఉన్నామన్నారు.

ఎంఈవోను సస్పెండ్ చేయాలి

కోసిగి, జనవరి 2: కోసిగి మండల ఇన్‌చార్జి ఎంఈవో మొయినుద్దీన్‌ను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షుడు ఈరేష్ కోరారు. మంగళవారం విచారణకు వచ్చిన డిప్యూటీ డీఈవో వెంకటరమణారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. డిప్యూటీ డీఈవో మాటాడుతూ నివేదికలు జిల్లా విద్యాధికారికి అందజేస్తామని తెలిపారు.

పులికనుమ ద్వారా సాగునీరు అందించాలి

పెద్దకడుబూరు , జనవరి 2: పులికనుమ ద్వారా సాగునీరు అందించాలని రైతు సంఘం నాయకులు పరమేష్, తిక్కన్న డిమాండ్ చేశారు. మంగళవారం పులికనుమ ప్రాజెక్టును రైతు సంఘం నాయకులు పరిశీలించారు. నాయకులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ఏపీఎంపై చర్యలు తీసుకోవాలి

కౌతాళం, జనవరి 2: వెలుగు ఏపీఎం రాజశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ డిమాండ్ చేశారు. కౌతాళంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద రైతు కూలీ సంఘం నాయకులతో కలసి ఏపీఎం రాజశేఖర్, కుంటనహల్ బుక్‌కీపర్‌లపై చర్యలు తీసుకోవాలని ధర్నా చేపట్టారు. అనంతరం వినతి పత్రంను ఎంపీడీఓ సుబ్బరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం మండల అధ్యక్షుడు నాగేంద్ర, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

దర్గా హుండీ లెక్కింపులో బయటి వ్యక్తులు

పట్టించుకోని వక్ఫ్ బోర్డు అధికారులు

హొళగుంద, జనవరి 2: ఎల్లార్తి షేక్షావలి, షాషావలి సాహెబ్‌ల దర్గాల హుండీ లెక్కింపు మంగళవారం ఉదయం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సబిహ పర్వీన్, ఇన్‌స్పెక్టర్లు అల్తాఫ్ హుస్సేన్, షేక్ ఇమ్రాన్, దర్గా ఈవో అబ్దుల్ రెహమాన్ అధ్వర్యంలో నిర్వహించారు. నాలుగు నెలలకుగాను రూ.10లక్షల 14వేల ఆదాయం లభించిందని ఈవో తెలిపారు. అయితే హుండీ లెక్కింపు సందర్భంగా లైవ్ వీడియో ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారులు ఏర్పాటు చేయలేదు. అలాగే ఉండి లెక్కింపులో దర్గా సంబంధిత సిబ్బంది పాల్గొనాల్సి ఉండగా, బయట వ్యక్తులకు కూలీ డబ్బులు ఇచ్చి తీసుకోరావడం పై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భక్తులు మొక్కుబడిగా దేవుడి హుండీలో బంగారు, వెండితోపాటు పెద్ద మొత్తంలో డబ్బులు ఇస్తారని, అవి తస్కరణకు గురయ్యే అవకాశం ఉందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై దర్గా ఈవో అబ్దుల్ రెహమాన్ వివరణ కోరగా దర్గాలో సీసీ కెమెరాలు ఉన్నాయని, వాటిలో కనిపిస్తాయని అన్నారు. బయట వ్యక్తుల గురించి అడుగగా స్థానికులకు రూ.500 కూలి ఇచ్చి తీసుకొచ్చినట్లు తెలిపారు.



హుండీ లెక్కింపులో పాల్గొన్న బయట వ్యక్తులు

వైసీపీకి బైబై

పార్టీని వీడనున్న సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు

ఆదోని, జనవరి 2: వైసీపీ ప్రభుత్వం విధానాలతో, ఎమ్మెల్యేల వైఖరితో విసిగిపోయి, ఆ పార్టీకి గుడ్ బై చెబుతున్నట్లు వైసీపీ మండల యూత్ ఉపాధ్యక్షుడు పరమేష్, మాజీ సర్పంచ్ సిద్ధ రమేష్, సచివాలయం కన్వీనర్లు లక్ష్మయ్య, సిద్ధప్ప తెలిపారు. మంగళవారం మండల యూత్ ఉపాధ్యక్షుడు పరమేష్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ 2001 నుండి 2011 వరకు రెండు దఫాలుగా గ్రామానికి సర్పంచ్ సేవలందించామని, ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఎక్కడుంటే, ఆ పార్టీలో ఉంటూ వచ్చినా, ఎలాంటి గుర్తింపు లేదన్నారు. అవకాశం ఉన్నంత వరకు వాడుకొని వదిలేయడమే వారి నైజం అన్నారు. తమ బాటలోనే చాలా మంది సర్పంచులు, సీనియర్ నాయకులు ఉన్నారన్నారు. ఒకే గ్రామంలో రెండు గ్రూపులు తయారు చేయడం, పనిచేసే వారిని మర్చిపోవడంతోనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నామన్నారు. త్వరలోనే ఏ పార్టీలో చేరేది చెబుతామన్నారు.

అధికారుల తప్పిదం వల్ల గ్రామాల్లో వివాదాలు

ఆలూరు, జనవరి 2: కొందరు రెవెన్యూ అధికారుల తప్పిదం వల్ల ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో వివాదాలు చెలరేగుతున్నాయని ఎంఆర్‌పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మీ నారాయణ, హాలహర్వి మండల అధ్యక్షుడు ఎల్లప్ప అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో వారు విలేకరులతో మాట్లాడుతూ హాలహర్వి మండల అర్ధగేరి గ్రామంలో దళిత మహిళ మోడీ ఈరమ్మకు సర్వే నెం.-2లో 1.48 సెంట్ల విస్తీర్ణం గల భూమిని హాలహర్వి మండల రెవెన్యూ అధికారులు 1992 సంవత్సరంలో ల్యాండ్ సీలింగ్ కింద పట్టా ఇచ్చారని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రికార్డులన్నీ ఆమె పేరుతోనే ఉన్నాయన్నారు. ఈ భూమి పైన కోర్టులో స్టేటస్‌కో ఉందన్నారు. అదే గ్రామానికి చెందిన సురేష్ రెడ్డి మనుషులు దౌర్జన్యంగా పంటను వేసుకొని తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం మండల రెవెన్యూ ఆర్ఐ, వీఆర్‌వో ఈ విషయంపై విచారణకు వచ్చినప్పుడు సురేష్ రెడ్డి భయపడి పొలం చుట్టుపక్కన ఉన్న వారందరూ అతనికే వత్తాసు పలికారని ఆరోపించారు. ల్యాండ్ సీలింగ్ భూములను దళితుల నుంచి అగ్రవర్ణాల వారు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే అదే గ్రామానికి చెందిన పట్టాభి సువర్ణమ్మకు కూడా 1992లో అస్సైండ్ ల్యాండ్ ఇచ్చారన్నారు. శంకర్ రెడ్డి అనే వ్యక్తి వచ్చి ఆ భూములు తనవే అంటూ, ఆర్‌డీవోకు ఫిర్యాదు చేశారన్నారు. ఆయన భూమి అయినప్పుడు 2002లో అధికారులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.

భళా.. బసవన్నా



ఎద్దుల బండ్లను లాగిన ఎద్దుతో యజమాని

కౌతాళం, జనవరి 2: ఒకటి కాదు రెండు కాదు మూడు ఎద్దుల బండ్లలో 51 వరి బస్తాలను ఒకే ఎద్దులాగింది. కౌతాళంలోని బైటిగేరికి చెందిన రైతు కోతేటి మూకన్నకు చెందిన వృషభం మూడు ఎద్దుల బండ్లను వాటిలో ఉన్న 51 వరి బస్తాలతో సహా దాదాపు 1 కిలోమీటరు వరకు సునాయసంగా లాగింది. నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని చూడ్డానికి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి బారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అనంతరం వృషభ యజమాని మూకన్నను పూలమాలలతో సన్మానించారు.

బీసీలకు జీరో బడ్జెట్ నిధులు

ఆదోని టౌన్, జనవరి 2: బీసీలకు జీరో బడ్జెట్ నిధులతో వైసీపీ పాలన చేసిందని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మలేకర్ శ్రీనివాస్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు నిర్వహించిన పాదయాత్రలో వైసీపీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని అన్నారు. 56 బీసీ కుల కార్పొరేషన్లకు ఏమాత్రం నిధులు మంజూరు కాలేదని, కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లకు విధులు అప్పజెప్పకుండా అవమానించారన్నారు. అధికారాలు లేని బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కూడా కల్పించకపోవడం దారుణమని, సబ్సిడీ రుణాలు, విదేశీ విద్యా రుణాలు, పారిశ్రామిక మూలధనం సబ్సిడీ రుణాలు నిలిపివేశారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఉన్న 37శాతం రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గించి వేశారని ఎద్దేవా చేశారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

మంత్రాలయం, జనవరి 2: మంత్రాలయం నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆర్‌పీవీఎఫ్ డివిజన్ అధ్యక్షుడు మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం మంత్రాలయంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా, కృష్ణ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ ఆర్డీఎస్ కుడి కాలువ, వేదవతి ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ ఐటీఐ కాలేజీ ఏర్పాటు చేసి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌పీవీఎఫ్ నాయకులు వీరేంద్ర, నాగరాజు, రవి, మునిస్వామి, రఘు, నరసింహులు పాల్గొన్నారు.